విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189




TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   సోమవారం 14 అక్టోబర్ 2024   పేజీలు : 4 వేల : 2.00


## మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్..: దత్తాత్రేయ



**మన వార్త** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ..అలమ్ బలైబ్ కార్యక్రమానికి తప్పకుండా వస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి  మాట నిలబెట్టుకున్నారని అన్నారు.రేవంత్ ఆత్మ విశ్వాసంతో ఎదిగిన వ్యక్తి అని%ొ% జడ్పీటీసీ నుంచి సీఎం స్థాయికి ఎదిగారని కొనియాడారు. అలయ్ బలయ్ కి రాజకీయాలకు సంబంధం లేదన్నారు. అలయ్ బలాయ్ కి రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎంలు పరస్పర అవగాహనతో పని చేయాలని సూచించారు. అన్ని రంగాల్లో ముందుండాలని, ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలన్నారు. నేను హర్యానాకి గవర్నర్ అయినప్పటికీ%ొ% తెలంగాణ బిడ్డనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో హస్తకళలను ప్రదర్శించామని, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కాగా, ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్తో పాటు మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు హరిబాబు, విజయశంకర్, గుర్మిత్ సింగ్, వివిధ పార్టీల కీలక నేతలు హాజరయ్యారు.

## దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం



**మన వార్త** హైదరాబాద్ ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని హిందూ మహాసముద్రం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం పశ్చిమ వాయవ్య దిశగా కదిలి నేడు మరింత విస్తరించింది. దీని ప్రభావంతో (అక్టోబరు 14) దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఇది క్రమేపీ పశ్చిమ వాయవ్య దిశగా ఏపీ దక్షిణ కోస్తా తీరం వైపు పయనించే అవకాశాలున్నాయని ఐఏండీ పేర్కొంది. దీని ప్రభావంతో విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపింది. ముఖ్యంగా, ఏపీ దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వివరించింది. ఈ నెల 17న ఉత్తరాంధ్ర, యానాంలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

### అపూర్వ వర్షం: 50 ఏళ్లలో తొలిసారిగా

## సహారా ఎడారిలో వరదలు



**మన వార్త** ప్రపంచంలోనే అతిపెద్ద ఎడారిగా పేరొందిన సహారా ఎడారిలో భారీ ఎత్తున వరదలు వచ్చాయి. ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం.ప్రపంచంలోనే అతి పెద్ద ఎడారిగా పేరొందిన సహారా ఎడారి ఎడారి ప్రాంతం కావడంతో ఇక్కడ కురుస్తున్న వర్షాలకు నీరు ప్రవహిస్తున్న శాటిలైట్ చిత్రాలు అందరినీ ఉ ద్రూతలూగించాయి.గత 50 ఏళ్లలో సహారా ఎడారిలో వరదలు రావడం ఇదే తొలిసారి అని నివేదిక పేర్కొంది.ఫ్లోరిడా: హరికేన్ మిల్టన్ మరణాలు- అనారోగ్యం, వరదలుబీ 2 లక్షల మందికి పైగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది భారీ వర్షాల కారణంగా మొరాకోలో వరదలు సంభవించాయి.కాగా, ఆగ్నేయ మొరాకోలో గత రెండు రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తుండడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర వరదలు వచ్చాయి. గత 2 రోజుల్లో ఇక్కడ కురిసిన వర్షపాతం వార్షిక సగటు కంటే ఎక్కువగా నమోదైందని, రాజధాని రబాత్‌కు దక్షిణంగా 450 కిలోమీటర్ల దూరంలోని టాగౌనైట్ గ్రామంలో కేవలం 24 గంటల్లో 100 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని వాతావరణ నిపుణులు తెలిపారు. దీనిపై మొరాకో వాతావరణ సంస్థ అధికారి హౌసిన్ యూబెబ్ మాట్లాడుతూ.. ‘గత 50 ఏళ్లలో ఇంత తక్కువ సమయంలో ఇంత భారీ వర్షాన్ని చూడలేదు. ఆగ్నేయంలోని డ్యామ్ రిజర్వాయర్లు సెప్టెంబర్‌లో అపూర్వమైన స్థాయిలో రీఫిల్ అయ్యాయని చెప్పారు. నాసా వరదల చిత్రాన్ని విడుదల చేసింది.జాగోరా మరియు టాటా మధ్య అర్ధ శతాబ్ద కాలంగా ఎండిపోయిన సరస్సు ఇరికి సరస్సు వరదల ద్వారా తిరిగి నింపబడిందని నాసా చే సంగ్రహించిన ఉపగ్రహ చిత్రాలు ఇప్పుడు వెల్లడిస్తున్నాయి. 18 మరణాలు..మొరాకోలో వర్షాల కారణంగా సంభవించిన వరదలు, ఇతర కారణాల వల్ల ఇప్పటివరకు 18 మంది మరణించిన సంగతి తెలిసిందే.ఉత్తర, మధ్య మరియు పశ్చిమ ఆఫ్రికా అంతటా 9 మిలియన్ చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న సహారా ఎడారి, గ్లోబల్ వార్మింగ్ కారణంగా తీవ్రమైన వాతావరణం నుండి పెరుగుతున్న ముప్పులను ఎదుర్కొంటోంది. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో భారీ తుపానులు వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు.






### ఇద్దరు పిల్లలను బావిలో తోసేసిన తండ్రి

## ఆ తర్వాత దారుణం




**మన వార్త** దసరా పండుగ వేళ కామారెడ్డి జిల్లా నందివాడలో తీవ్ర విషాదం జరిగింది. ఓ తండ్రి తన ఇద్దరు కుమారులను బావిలో తోసి సూసైడ్ చేసుకున్నాడు. బెట్టింగ్ల కారణంగా అప్పుల బాధతో ఆ తండ్రి తన ఇద్దరు కొడుకులను చంపి, తాను కూడా చనిపోయాడు.పూర్తి వివరాల్లోకి వెళితే.ఇద్దరి పిల్లలను బావిలో తోసేసి నందివాడకు చెందిన చిట్టపు శ్రీనివాస్ (35) - అపర్ణ దంపతులకు ఇద్దరు కుమారులు విగ్నేష్ (6), అనిరుధ్ (4) ఉన్నారు. ఇప్పుడంతా దసరా వేడుకలు జరుగుతున్నాయి కాబట్టి ఈ సందర్భంగా ఇద్దరి పిల్లల్ని తీసుకుని రాత్రి 7.30 గంటల సమయంలో దుర్గమ్మ నిమజ్జనానికి శ్రీనివాస్ వెళ్లాడు. ఇక రాత్రి 10 గంటలు దాటినా వారు ఎంతకీ ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య అపర్ణ శ్రీనివాస్కు ఫోన్ చేసింది. ఎన్ని సార్లు ఫోన్ చేసినా అతడు లిఫ్ట్ చేయలేదు. అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఫోన్ చేస్తే స్విచ్చాఫ్ వచ్చింది. దీంతో కంగారు పడిన అపర్ణ పోలీసులకు సమాచారం అందించింది.దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సమీప ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఇవాళ ఉదయం గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో పిల్లల మృతదేహాలు కనిపించాయి. ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో అతడి మృతదేహాన్ని బావిలో గుర్తించారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అయితే శ్రీనివాస్ మృతికి బెట్టింగే కారణమని తెలుస్తోంది. శ్రీనివాస్ బెట్టింగ్లకు బాగా అలవాటు పడినట్లు సమాచారం. దీంతో శ్రీనివాస్, అపర్ణ మధ్య గొడవలు జరిగినట్లు తెలుస్తోంది. కాగా శ్రీనివాస్ చేసిన అప్పులు తీర్చడానికి ఎకరం పొలం అమ్మినప్పటికీ చేసిన అప్పులు తీరలేదని సమాచారం. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.




విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



## గీసుగొండ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత..
# పీఎస్‌కు చేరుకున్న మంత్రి కొండా సురేఖ




**మన వార్త** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ వర్గీయుల మధ్య తలెత్తిన ఫ్లెక్సీ వివాదం తారాస్థాయికి చేరింది. దసరా పండుగను పురస్కరించుకొని ధర్మారంలో మంత్రి కొండా వర్గీయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో రేవూరి ఫొటో లేదని ఆయన వర్గీయులు వాటిని చింపివేయడం. ఫ్లెక్సీని ధ్వంసం చేశారని రేవూరి వర్గీయులపై కొండా అనుచరులు దాడి చేయడంతో ఈ వివాదం మొదలైంది. తమపై దాడి చేశారని రేవూరి వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. గీసుకొండ పోలీసులు ముగ్గురు కొండా అనుచరులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన ఆ ముగ్గురిని విడిచి పెట్టాలని కొండా అనుచరులు ఆదివారం ధర్మారం వద్ద వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ఎమ్మెల్యే రేవూరి అక్రమంగా కేసులు పెట్టించి తమను వేధిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి కొండా సురేఖ గీసుగొండ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. కార్యకర్తల వివాదంపై సీఐని అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంత్రి కొండా సురేఖ పోలీస్ స్టేషన్ కు విచ్చేశారని తెలుసుకున్న కొండా అనుచరులు భారీగా అక్కడికి చేరుకున్నారు. దాంతో, అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# పట్నం బాట పట్టిన జనం
## పంతంగి టోల్‌ప్లాజా వద్ద భారీ రద్దీ




**మన వార్త** దసరా సెలవులకు సొంతూళ్లకు వెళ్లిన వారు తిరిగి హైదరాబాద్‌కు పయనమవ్వడంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్ నుంచి దాదాపు కొయ్యలగూడెం వరకు అదే పరిస్థితి. వాహనాలు చాలా నెమ్మదిగా కదులుతున్నాయి. చాలా మంది సొంతవాహనాల్లోనే వస్తుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సాంకేతిక లోపం...మరోవైపు, నల్గొండ జిల్లా, కేతేపల్లి మండలం కొర్లపాడు టోల్‌ప్లాజా వద్ద ఫాస్టాగ్ స్కానర్లు పనిచేయకపోవడంతో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. సిబ్బంది మొబైల్స్ స్కానర్లతో స్కాన్ చేస్తూ ట్రాఫిక్‌ని క్లియర్ చేస్తున్నారు. వాహనదారులందరూ సాయంత్రానికి హైదరాబాద్ చేరుకునేలా ఒకే సమయంలో రోడ్లపైకి రావడంతో ఈ పరిస్థితి తలెత్తిందని టోల్ గేట్ సిబ్బంది చెప్తున్నారు.

## వరంగల్-హైదరాబాద్ హైవేపై
# భారీగా ట్రాఫిక్ జామ్



**మన వార్త** దసరా పండుగ నేపథ్యంలో టోల్‌గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. బతుకమ్మ, దసరా ఉత్సవాలు ముగియడంతో పల్లెలకు తరలిన ప్రజలు హైదరాబాద్ బాట పట్టారు. కాగా, యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడురు టోల్ గేట్ వద్ద సాంకేతిక లోపంతో లోపం ఏర్పడింది. దీంతో వరంగల్-హైదరాబాద్ నేషనల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఛత్తీస్ గడ్ ఎన్ కౌంటర్ పై మావోయిస్టు పార్టీ
# కీలక ప్రకటన



**మన వార్త** 31మంది మావోయిస్టులను కోల్పోయిన చత్తీస్ గడ్ బస్తర్ ఎన్ కౌంటర్ పై ఎట్టకేలకు మావోయిస్టు పార్టీ అధికారికంగా స్పందించింది. ఛత్తీస్ గడ్ ఎన్ కౌంటర్ పోరాటంలో 14 మంది మావోలు మృతి చెందారని..కాల్పుల్లో గాయపడ్డ మిగతా 17 మందిని భద్రతా బలగాలు పట్టుకుని కాల్చి చంపాయని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఎన్ కౌంటర్ జరిగిన 9 రోజుల తర్వాత బస్తర్ డివిజనల్ కమిటీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) నుంచి పత్రికా ప్రకటన వెలువడింది. "ఎన్ కౌంటర్ జరిగిన రోజు ఉదయం 6 గంటలకు అన్ని వైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టాయని, భోజనం చేస్తున్న సమయంలో దాడికి పాల్పడ్డారని, ఒకే రోజు ఆరు సార్లు ఎదురు కాల్పులు జరిపారని మావోయిస్టు పార్టీ ప్రకటించింది. ఉదయం 6:30 నుంచి 11 గంటల వరకు కాల్పులు జరిగాయని, గ్రామం చుట్టూ భద్రతా బలగాలు మోహరించాయని, శిబిరాన్ని ఖాళీ చేసేందుకు ప్రయత్నం చేస్తూనే శత్రువులను ప్రతిఘటిస్తూ వెళుతుండగా మరో వైపు నుంచి కూడా కాల్పులు మొదలయ్యాయని వివరించింది. ధైర్యంగా ఎదురు కాల్పులు ప్రారంభించినప్పటికి భద్రతా బలగాలు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 8 మంది సహచరులు చనిపోగా 12 మంది సహచరులు గాయపడ్డారని, 15 నిమిషాల ప్రతిఘటన తర్వాత మళ్లీ గాయపడిన సహచరులతో కలిసి వెళ్లామని, నాల్గవసారి మళ్లీ కాల్పులు జరిపారని, ఈ కాల్పుల్లో మరో నలుగురు సహచరులు గాయపడ్డారని, అక్కడి నుంచి 30 నిమిషాల దూరం వెళ్లిన తర్వాత శత్రువులు ఎల్ ఫార్మేషన్లో కూర్చుని కాల్పులు జరిపారని తెలిపింది. ఇక్కడి నుంచి రెండు జట్లు విడిపోయాయని, ఉదయం 11:30 గంటలకు ప్రారంభమైన కాల్పులు రాత్రి 9 గంటల వరకు అడపాదడపా 11 సార్లు కొనసాగాయని, ఆ కాల్పుల్లో మా సహచరులు 14 మంది మృతి చెందారని, గాయపడిన 17 మంది మావోయిస్టులను పట్టుకుని 5వ తేదీ ఉదయం 8 గంటలకు భద్రతా బలగాలు కాల్చి చంపాయని మావోయిస్టు పార్టీ ప్రకటించింది. బస్తర్ డివిజనల్ కమిటీ మృతి చెందిన మావోయిస్టులకి నివాళులర్పించినట్లు పేర్కొంది. విప్లవకారులు, ప్రజానీకం తమ నెరవేరని కలలను సాకారం చేసుకునేందుకు దృఢ సంకల్పంతో పని చేయాలని తూర్పు బస్తర్ డివిజనల్ కమిటీ విజ్ఞప్తి చేసింది. అమరవీరులందరినీ స్మరించుకుంటూ ప్రతి గ్రామంలో సంస్మరణ సభలు నిర్వహించాలని పత్రికా ప్రకటనలో పేర్కొంది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## హైదరాబాద్ మేయర్ విజయ లక్ష్మిపై
# కేసు నమోదు




**మన వార్త** బతుకమ్మ వేడుకల్లో డీజే ఉపయోగించినందుకు గానూ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో పాటు మరో ఇద్దరిపై బంజారాహిల్స్ పోలీసులు సుమోటాగా కేసు నమోదు చేశారు. నిర్దేశిత సమయం దాటిన తరువాత పెద్ద సౌండ్‌తో డీజే పెట్టారని ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారు. మేయర్‌తో పాటు నిర్వాహకులు విజయ్‌కుమార్, గౌస్ ల మీద కేసు నమోదయ్యింది.

## కనకదుర్గమ్మ ఆలయంలో
# భవానీ స్వాముల రద్దీ



**మన వార్త** విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో భవానీ స్వాముల రద్దీ పెరిగింది. భవానీ మాల ధారణ చేపట్టిన స్వాములు ఇంద్రకీలాద్రికి పోటెత్తుతున్నారు. భవానీలు భారీ సంఖ్యలో వస్తుండడంతో అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఏపీ దేవాదాయ శాఖ కమిసనర్ శ్రీరామ్ సత్యనారాయణ, కనకదుర్గ ఆలయ ఈవో స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. క్యూలైన్లలో మహిళలు, పిల్లలు, వృద్ధ స్వాములు కూడా ఉండడంతో వారికోసం పాలు, బిస్కెట్లు, మజ్జిగ అందిస్తున్నారు. ఎండ వేడిమిని దృష్టిలో ఉంచుకుని ఎక్కడిక్కడ తాగునీరు అందుబాటులో ఉంచారు. క్యూలైన్లకు దగ్గరగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

# నీళ్ల బోరింగ్ పంపును బాగు చేయండి

**-మాదిగ ఐక్యవేదికలిఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోరు...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 13 =మన వార్తా ప్రసాదం )**
సుజాతనగర్ గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్ లో గల శిధిలావస్థకు చేరి పాడైన బోరింగ్ పంపును వెంటనే రిపేరు చేయాలని కోరుతూ ఆదివారం నాడు ఐక్యవేదిక నాయకులు కాలనీ వాసులతో కలిసి పంపు వద్ద నిరసన తెలిపారు" ఈ సందర్భంగా ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ, నీళ్ల బోరింగ్ రిపేరుకు గురై నెలలు గడుస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని, కాలనీవాసులందరూ అధికారులకు నేరుగా విన్నవించుకున్న స్పందన లేదని, ఈ ప్రాంతానికి ఇది ఒక్కటే నీళ్లకు ఆధారమని, ఈ ప్రాంత మహిళలు రోజువారి వాడుకునేందుకు ఈ యొక్క బోరింగ్ ఎంతో ఉపయోగపడుతుందని, గతంలో పలుమార్లు ఇదే పరిస్థితి నెలకొన్నదని ,దానికి నామమాత్రంగా రిపేర్ చేయడం వలన మరల ఇలాంటి పరిస్థితి వచ్చిందని, నామమాత్రపు పనులు కాకుండా శాశ్వత మరమ్మతులు చేయాలని అన్నారు" పంచాయతీ ద్వారా రోజు వచ్చే పంపులు అనివార్య కారణాలవల్ల రాకపోతే నీళ్ల కోసం మరీ ఇబ్బందులకు కాలనీవాసులు గురవుతున్నారని తెలిపారు "వర్షం వస్తే చాలు బోరింగ్ దగ్గర ఎక్కువ నీళ్లు నిలుస్తున్నాయని దాని ద్వారా ఆ ప్రాంతం బురదమయంగా మారుతుందని బోరింగ్ చుట్టుపక్కల సిమెంటు పళ్లెం కట్టించాలని వారు కోరారు" ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక మండల సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు ,మాజీ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ మీరాభి, మండల కమిటీ సభ్యులు మంద చంటి, దంసలపూడి పవన్, కేసు పాక శ్రీను, గుర్రం పవన్, గోపి ,రాంబాబు, కుక్కమూడి అంజమ్మ ,గుర్రం కోటేశ్వరి, కేసు పాక పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 13 (మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రుద్రంపూర్ శరన్నవత్రుల సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీఎంపీపీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకునిప్రజలందరికీఅష్టఐశ్వర్యాలుఆయురారోగ్యాతో మీరు కోరుకున్న కోరికలన్నీ తీర్చాలని సుఖ సంతోషాలతో ఊరు వాడ ప్రజలందరూ ఉండాలని అమ్మవారిని కోరుకుంటూశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.నేరెళ్ల రమేష్. లక్ష్మీదేవి పల్లి సిపిఐ మండల సహాయ కార్యదర్శి నునవత్ గోవింద్. కాంగ్రెస్ జిల్లా నాయకులు.పసుపులేటి.వీరబాబు. పాషా. సలిగంటి.శ్రీను. సలిగంటి సుమన్. తదితరులు పాల్గొన్నారు.

## దసరా సంబురలలో పాల్గొన్నా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు



చిల్కానగర్ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో నిర్వహించిన దసరా వేడుకలకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి రాక్షస శక్తిపై దైవీ శక్తి ఆధర్మంపై ధర్మం గెలిచిన వేడుకను యావతు హిందూ సమాజం జరుపుకునే పండుగే విజయదశమి అని మీ అందరి జీవితాల్లో కూడా విజయాలు సిద్ధించాలని ఆ జగన్మాత అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలగా భారీఎత్తున దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నా దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ని ఈటల రాజేందర్ అభినందించారు. వారితో పాటు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఉత్సవాలలో పాల్గొన్నారు. గోనే శ్రీకాంత్ మాట్లాడుతూ విజయానికి చిహ్నమే విజయదశమి అన్నారు. చిలుకనగర్ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ గోనె శైలజ, చిల్కానగర్ డివిజన్ పురప్రముఖులు బూరుగుల రమేష్ , కొంపల్లి బాలరాజ్, భరత్ రెడ్డి, వీరారెడ్డి, గోపాల్ రెడ్డి, ఆడెపు అంజయ్య, కొంపల్లి రవీందర్, స్వామి యాదవ్, కావాలి నర్సింహ్మా, అశోక్ చారి, బొమ్మ రమేష్, గుర్రాల మల్లేష్, కృష్ణ ముదిరాజ్, రాంచందర్, వాసు, ఉదయ్ గుప్త, శ్రీనివాస్, సామల నాగరాజు, లక్ష్మి నారాయణ, కొంపల్లి రాజు, కొండల్ రావు, ఆర్. బలరాం, ఉమేష్ సింగ్, వంజరి బాలాజీ, భద్ర అశ్వన్ మరియు దసరా ఉత్సవ సమితి సభ్యులు దప్పు దత్తసాయి,కొట్టం ఉపేందర్ రెడ్డి, పెరుమాళ్ శివ కుమార్, మడిపడిగే శ్రీనివాస్, వెంకట్,దివిటి రామరాజ్, ఇంద్రరాల రమేష్,పరశురామ్, నాగ ప్రసాద్ రెడ్డి, సురేష్,గంజి శ్రీకాంత్,పలుగుల నరేష్, రాచకొండ శివ,తమ్మల సాయి, చిన్నబోయిన అనిల్, పోలోజు శ్రీనివాస్,తెలంగాణ సంపత్,నాని ముదిరాజ్ ,వంశీ చారి,భాను, జేమ్స్, ప్రదీప్, లావణ్య,మమత, ప్రభావతి,లలిత తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదిపుర్ గ్రామంలో విజయదశమి సంబరాలు



**గజ్వేల్ అక్టోబర్ 13, (మన వార్త (ప్రతినిధి జీ మురళి)**
సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో శనివారం విజయదశమి పురస్కరించుకొని గ్రామంలో హనుమాన్ ఆలయంలో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే విజయదశమి ఉత్సవాలలో భాగంగా ఈ సంవత్సరం కూడా రావణ దహన కార్యక్రమాన్ని ప్రత్యేకంగా శ్రీరాముని చేతుల మీదుగా రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం పాల పిట్టను దర్శించుకుని జమ్మి చెట్టు ఆలకులతో బంధుమిత్రులను అలింగనం చేసుకుని బిడ్డ అల్లుళ్లకు కొడుకు కోడలతో మనవలు మనవరాళ్లతో ఆనంద గడిపారని గ్రామ ప్రజలు యువకులు తమ అభిప్రాయం తెలిపారు మహిళలు,యువత చిన్నపిల్లలు పెద్దలు బతుకమ్మ పాటలు కోలాట పాటలు పాడుతూ నృత్యం చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, యుత్ , పెద్దలు పాల్గొన్నారని తెలిపారు.

## గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న గిరిజనులకు పట్టాలిచ్చి ఇళ్లు మంజూరు చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 13 ( మన వార్త ప్రతినిధి)**
సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజులి పాత అంజనాపురంలో గుడిసెలు వేసుకుని గత నాలుగు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న పేద గిరిజనులకు స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పాత అంజనాపురంలో గుడిసెల వద్ద సిపిఎం శాఖా మహాసభలు జరిగాయి. ముందుగా పార్టీ నాయకురాలు నాగరత్నమ్మ జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి లిక్కి బాలరాజు నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఇంటి స్థలం లేక ప్రభుత్వ ఖాలి స్థలంలో గుడిసెలు వేసుకొని కరెంటు మంచినీటి సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చీకట్లో ఉంటూ ఎప్పుడు ఏ పురుగు పాము కరుస్తుందోనని భయాందోళనతో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకని గిరిజనులకు అక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు మొదట పాత అంజనపురం లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు భూమి దక్కేవరకు పక్కా ఇల్లు నిర్మించే వరకు సిపిఎం పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. మరో భూ పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కమిటీ సభ్యులు తిరుపతిరావు గండమాల భాస్కర్ నాయకులు ఉప్పెర్ల ప్రశాంత్ జానకి రాములు నాగమణి కళావతి బక్కమ్మ సీత సావిత్రి రఘు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మి పూజ కార్యక్రమానికి హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 13 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసుజాతనగర్ మండల పరిధిలోబి దసరా పండుగ సందర్భంగా జరిగిన జమ్మి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అశేష జనవాహినికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కెసాబీర్ పాషా, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, సీపీఐ, ఏఐటీయూసీ మండల నాయకులు బొడ్డు కేశవరావు. తాళ్లూరి పాపారావు కోమారి కృష్ణ మరియు బిజెపి నాయకులు బొడ్డు శివప్రసాద్ (బుజ్జి) ఉబ్బనపల్లి వినీత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం లక్ష్మణరావు ఎస్.కె అబిద్ మరియు అమ్మవారి నవరాత్రి కార్యక్రమాలలో నిత్య పూజా కార్యక్రమాలు జనార్దన్ శర్మ బొడ్డు శ్యాంసుందర్ హేమలత దంపతులు మరియు కొండపల్లి జనార్ధన్ చిట్లూరి కిషోరు గ్రామ ప్రజల చే దేవీ నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించ బడినవి.

## ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గా మోతె ఎల్లారెడ్డి



**శంకరపట్నం,అక్టోబర్ 13(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గా మోతే ఎల్లారెడ్డి నియామకమయ్యారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మోతె ఎల్లారెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకుగా పాల్గొని ఎన్నో ఉద్యమాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గా మోతె ఎల్లారెడ్డిని ప్రకటించారు. ఎల్లారెడ్డి మాట్లాడుతూ,, తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్ కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమార్ స్వామి కి మరియు రాష్ట్ర నాయకులకు జిల్లా బాధ్యులకు మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇల్లంతకుంటలో వైభవంగా సాగిన ఆర్ఎస్ఎస్ పథసంచలన్ విజయదశమి ఉత్సవం





**ఇల్లంతకుంట అక్టోబర్: 13( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభమై ఈ విజయదశమితో 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరంలో అడుగు పెట్టిన శుభ సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఘనవేషధారి స్వయం సేవకులు పథసంచలన్,విజయదశమి ఉత్సవం,ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చెరుకు పవన్ శర్మ ఇల్లంతకుంట మండలం బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ఈ దేశం ఎంతో విశిష్టమైనదని సనాతన ధర్మం ఆత్యాధునికమైనదిగాను కాలానుగుణంగా నిత్య నూతనంగాను ఉంటుందని ఆర్ఎస్ఎస్ 1925 లో ప్రారంభమై నేటికి ఒక సంస్థ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా గొప్ప విషయమని దానిలో పాలుపంచుకోవడం నాకు చాలా ఆనందాన్నిచ్చిందని హిందూ ధర్మాన్ని,జాతీయ భావనలను ముందుకు తీసుకువెళ్లడంలో ఆర్ఎస్ఎస్ చాలా బాగా పనిచేస్తుంది అని తెలిపారు. తదనంతరం ప్రధాన వక్త మ్యాన రాంప్రసాద్ మాట్లాడుతూ ఈ దేశంలో ధర్మం నిజాయితీ,జాతీయతా భావాలు సమాజంలోకి తీసుకెళ్లడంలో ఆర్ఎస్ఎస్ ముందుంటుందని అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అంటే క్రమశిక్షణ కలిగిన ఆర్గనైజేషన్ అని కార్య పద్ధతి,పని విధానంలో సులభతరంతో ఇంత స్థాయికి వచ్చిందని ఆర్ఎస్ఎస్ లో ప్రధానమైనది ముఖ్యంగా శాఖ అని దీనిని నిర్వహించడానికి వర్గ,బైఠక్,సాంఘిక్ లు తోడ్పడతాయని తెలిపారు. ఆర్ఎస్ఎస్ బయట నుంచి చూసే వారికి అర్థం కాదని అది శాఖ ద్వారానే శాఖలో పాల్గొనడం ద్వారానే దాని పరి విధానము అర్థం అవుతుందని దానిని డాక్టర్ జి అలాగే రూపొందించారని ఎవరైనా ఆర్ఎస్ఎస్ వ్యతిరేకంగా అనుకున్నప్పుడు శాఖలో పాల్గొనాలని అప్పుడు సంఘం అర్థమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఖండ కార్యకారిణి,ఇల్లంతకుంట స్వయంసేవకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెత్త కార్మికులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**జహీరాబాద్, అక్టోబర్ 13 (మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి ప్రజల నివాసాల నుండి చెత్తను సేకరించే కార్మికులనుండి సమస్యలు ఎదుర్కుంటున్నామని ఐడిఎస్ఎంటి కాలని ప్రజలు వాపోతున్నారు. జహీరాబాద్ లో చెత్తను సేకరించే కార్మికులు ఐడిఎస్ఎంటి కాలనీ లోని పార్కు స్థలంలో నివాసం ఉంటున్నారు. పార్కులో ఓ మూలన స్నానపు ప్రహారాలను ఏర్పాటు చేసుకుని, అక్కడే బట్టలు శుభ్రం చేసుకుంటున్నారు. అయితే వారి వ్యక్తిగత అవసరాలకు వాడిని తర్వాత వచ్చే మురికి నీరు పక్కనే ఉన్న రోడ్డు పై నిలిచి, దారిపై బురద కుంటగా మారడంతో పాటు, ఆ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతుంది. దీనితో అటు పక్కన నివాసం ఉండే కాలని ప్రజల నిత్యం రాక పోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పురపాలక సంఘం అధికారులు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

## దుర్గామాత ఉత్సవ కమిటీ మార్కెట్ యాడ్ ఆధ్వర్యంలో వైభవంగా అమ్మవారి శోభాయాత్ర



**ఇల్లంతకుంట అక్టోబర్: 13 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని అనంతారం గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు సాంప్రదాయంగా గంగ ఒడికి సాగనంపారు. గ్రామంలో నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు,యువతీ యువకుల ఆటపాటలు,కోలాటాలు,భజనలతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర ఆకట్టుకుంది.

# చదువే సకల సమస్యలకు పరిష్కారం...



**-ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సి.ఐ.చెంద్రశేఖర్**

**గంభీరావుపేట అక్టోబర్ 13 మన వార్త ప్రతినిధి**

చదువే సకల సమస్యలకు పరిష్కారమని నర్మాల వాస్తవ్యుడు ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సీఐ మరాఠీ చంద్రశేఖర్ అన్నారు.గ్రామానికి చెందిన పలువురు యువతీ,యువకులు ఆయా రంగాల్లో ఉద్యోగాలు సాధించారు.ఈ సందర్భంగా మరాఠీ పరివారం తరపున మల్లిఖార్జున్,చంద్రశేఖర్,అజయ్ లు ఉద్యోగాలు పొందిన వారితో పాటు వారి తల్లి,దండ్రులకు స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తల్లిదండ్రులు తమ పిల్లల ఎదుగుదలకు స్వయం క్రమశిక్షణ పాటించాలని, మిత్రులతో పిల్లలు తిరిగేటప్పుడు నిఘా పెట్టాలన్నారు. కసితో కష్ట పడిన చదువు వృధా కాదన్నారు.ఇంకా పలువురు వక్తలు మాట్లాడుతూ.మరాఠీ సోదరులు ఉన్నత చదువుతో ఉద్యోగాలు పొంది పలువురికి మార్గదర్శకులయ్యారని కొనియాడారు.సన్మానం పొందిన వారిలో రంగినేని పల్లవి ఏఈఈ,తొట్ల కుమార్ యాదవ్ టీచర్,చింతల విద్యా రాణి టీచర్,ఎంద్రాల అనన్య వైద్యురాలు, పసుపునూరి శ్రీలేఖ సీఏ ఐసీఐసీఐ జోనల్ మేనేజర్ ఉన్నారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగారాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజు, తిరుపతి గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్సింహులు, రాజు, రమేశ్ గౌడ్, ఆర్ఎంపీ డాక్టర్లు మల్లేశం, శ్రీరాములు, ఆంజనేయులు, కిషోర్, సత్యనారాయణ, రాజు, మహేశ్,కళ్యాణ్ ఉన్నారు.

## గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను అభినందించిన కల్వకుర్తి సీఐ



**అక్టోబర్ 13 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి డిపో ముందల వర్షాకాలం వల్ల రోడ్డు పైన గుంతలు పడడంతో పండగ కు వచ్చిన ప్రజలకు ఇబ్బందిగా ఉందని గమనించిన కల్వకుర్తి గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సయ్యద్ ఎజాస్ అలీ, విజేందర్, నారాయణ మహమ్మద్ సుల్తాన్,హర్యా నాయక్, బాల చంద్రయ్య, సిమెంటు కంకర ఇసుక కలిపి గుంతలు ఉన్న రోడ్డు మరమ్మతు చేయడం జరిగింది. ఇంత మంచి పని చేసినందుకు కల్వకుర్తి సీఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందికరంగా మారిన గుంతలను గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరమ్మతు చేయించడం చాలా గొప్ప విషయమని వాళ్ళని అభినందించారు.

# వినయ్ ని అభినందించిన సీఐ..



**-నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గురుకుల పూర్వ విద్యార్థి...**

**జమ్మికుంట, అక్టోబర్ 13( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు కు చెందిన ఆకునూరు స్వరూప రాజుల మొదటి కుమారుడు ఆకునూరు వినయ్ ఒక సంవత్సర కాలంలోనే నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా పట్టణ సీఐ రవి వినయ్ ని శాలువతో సత్కరించి అభినందించారు. 2023 లో కేంద్రీయ విద్యాలయంలో టి జి టి (పి %ఉ% హెచ్. ఈ)2024 ఫిబ్రవరి లో గురుకులం స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ( పి. డి)ఇటీవల వెలువడిన డి ఎస్సి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి ఈ టి ) కరీంనగర్ జిల్లా మొదటి విజేత, డి. ఎస్సీ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) సాధించడం గర్వ కారణమని తెలిపారు.సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించిన వినయ్ యువతకు ఆదర్శమని అన్నారు. వినయ్ ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల పూర్వ విద్యార్థులు అంబాల ప్రభాకర్ ప్రభు, దొడ్డ కుమారస్వామి, శనిగరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు..

**జమ్మికుంట, అక్టోబర్ 13( మన వార్త ప్రతినిధి):**

దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం ఇల్లందకుంట గ్రామనికి చెందిన కొత్తూరి సురేష్ (30) జమ్మికుంట లోని ఓ ఫిజియో థెరపీ క్లినిక్ లో పని చేస్తున్నాడు జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన కలకోట శంకర్ చిన్న కూతురు కలకోట స్ఫూర్తి తో ఐదు సంవత్సరాల క్రితం పెళ్లి చేస్తానని పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకున్నారు, ఎప్పుడు పెళ్లి చేయమని అడిగినా వాయిదాల మీద వాయిదాలు వేస్తూ చివరికి స్ఫూర్తి ని ఇవ్వడం ఇష్టం లేదని తెలపడంతో, అన్ని మర్చిపోయి తన పని తను చేసుకుంటున్నాని, దసరా పండుగ రోజు వావిలాలలోని తమ బంధువుల ఇంటికి వెళ్లగా రాత్రి కలకోట శంకర్ అతని కొడుకు దుర్భాషలాడి కర్రతో దాడి చేయగా గాయాలయ్యాయని వారితో నాకు ప్రాణభయం ఉందని, సంఘటన జరిగిన సమయంలో ప్రత్యక్ష సాక్షులు గా కలకోట సారయ్య,కలకోట కుమార్,నాగరాజు పోలీస్ ఆధ్వర్యంలో తనకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ వరంగంటి రవి తెలిపారు.

# దసరా వేడుకలు..



**జమ్మికుంట, అక్టోబర్ 13( మన వార్త ప్రతినిధి):**

దసరా పండుగ వేడుకలు పాతర్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదయాల్లో భాగంగా వంశ పారంపర్యంగా వస్తున్న దసరా వేడుకలు పాతర్లపల్లి గ్రామంలో కోడం రాజు సంస్కృతిని సాంప్రదాయాలను చాటుతూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలలో చదివిన యువతికి ఎంబిబిఎస్ లో సీటు.. సన్మానించిన రమేశ్...



**అక్టోబర్ 13(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

డాక్టర్ పీవీ రంగారావు గురుకుల పాఠశాలలో చదువుకున్న బీమదేవరపల్లి మండలం కొప్పుర్ గ్రామ గుడికందుల రజిత తిరుపతి ల కూతురు గుడికందుల మేఘనకు ఆదిలాబాద్ జిల్లా లో ప్రభుత్వ ఎంబిబిఎస్ మెడికల్ వచ్చింది,సైదాపూర్ మండలం రాయికల్ తండ గ్రామానికి చెందిన బానోతు రమేశ్,మమతల రెండవ కూతురు బానోతు శృతిక కు కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు వచ్చింది.ఈ సందర్భంగా డాక్టర్ పీవీ రంగారావు గురుకుల బాలికల పాఠశాల మాజీ చైర్మన్ అనపురం రమేశ్ గౌడ్ గుడికందుల మేఘన, బానోతు శృతికలను శాలువాలతో సన్మానించి స్వీటు తినిపించారు.అనపురం రమేశ్ గౌడ్ మాట్లాడుతూ... పేదింటి బిడ్డలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎంబిబిఎస్ లో సీటు సంపాదించడం ఆనందంగా ఉందని,వారి తల్లిదండ్రుల శ్రమకు తగ్గ ఫలితం చూపించారని భవిష్యత్తులో వైద్య విద్యలో పిజి లు చేసి పేద కుటుంబాలకు ఆరోగ్య విషయాల్లో సహాయపడాలని సలహాలు సూచనలు చేసి మేఘన,శృతిక లతో పాటు వారి తల్లిదండ్రులకు,వారికి విధ్యనందించిన గురువులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా గాంధీనగర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ అనపురం శ్రీనివాస్ గౌడ్,బానోతు రమేశ్, గుడికందుల తిరుపతి, అనపురం సుజాతలు ఉన్నారు.

# ఘనంగా అమ్మవారి శోభాయాత్ర మరియు అవబృధ స్నానం



**అక్టోబర్ 13 మన వార్త ప్రతినిధి**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తిలో దేవి దివ్య శరణావరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసినవి.అమ్మవారికి తొమ్మిది రోజులు అలంకరించిన చీరలను వేలం వేయడం జరిగింది.వాసవి మాత మరియు సరస్వతి మాత చీరలు భక్తులు వేలం పాటలో కైవసం చేసుకోవడం జరిగింది.చీరల మొత్తం విలువ 16,65,336/- రూపాయలు.అత్యధికంగా దుర్గామాత చీర ?1,70,116/- రూపాయలకు వాస రవికుమార్ కైవసం చేసుకోవడం జరిగింది.అమ్మవారి శోభాయాత్ర శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా అమ్మవారిని కల్వకుర్తి పురవీధుల గుండా మేళ తాళాలతో, కోలాటాలు, దాండియా నృత్యాలచే అత్యంత శోభాయమానంగా, కన్నుల పండుగగా శోభాయాత్ర కొనసాగడం జరిగింది.అవబృద స్నానము: సాయంత్రం 7 గంటలకు సింహాద్రి డికార్డిగేటర్స్.నందుఅవబృధస్నానం ఏర్పాటుచేయడం జరిగింది.అనంతరం ఉత్సవ కమిటీ కార్యవర్గానికి మరియు దాతలకు సన్మానం చేయడం జరిగింది.దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ , ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కల్వకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొందూరు గోవర్ధన్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం , అవోప, వాసవి క్లబ్ మరియు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా సిద్ధంశెట్టి వేణు ఘన విజయం



**-ఆర్యవైశ్యుల మదిలో స్థానం పదిలం...**

**-ఆర్యవైశ్యుల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతా...**

**-సిద్ధంశెట్టి వేణు...**

**వేములవాడ, అక్టోబర్ 13 (మన వార్తా ప్రతినిధి )**

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య అధ్యక్ష మహాసభ ఎన్నికల్లో 173 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన వేణు. హోరాహోరిగా జరిగిన వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా వేములవాడ పట్టణానికి చెందిన సిద్దాంశెట్టి వేణు గెలుపొందారు. ఆదివారం రోజున వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో జరిగిన ఎన్నికల్లో మిగతా అభ్యర్థుల పై 173 ఓట్ల తేడాతో గెలుపొందినట్లు ఎన్నికల నిర్వాహకులు ప్రకటించారు. వేణు అఖండ మెజార్టీతో గెలుపొందడంతో పట్టణ ఆర్యవైశ్యులు, ఆయన అభిమానులు సంబరాలు చేసుకుంటు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా గెలుపులో స్థానిక ఆర్యవైశ్యులు అందరూ భాగస్వాములు కావడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రానున్న రోజులలో ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని, మీ కుటుంబంలో వ్యక్తిగా ఉంటానని అన్నారు. నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు,స్థానిక ఆర్యవైశ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పులి సన్నిత ను అభినందించిన ప్రభుత్వ విప్



**వేములవాడ అక్టోబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

హిమాచల్ ప్రదేశ్ లోని మనాలి 4250 మీటర్స్ కలిగిన మౌంట్ పటాల్సు పర్వతాన్ని ఇంటర్నేషనల్ మౌంటెనీర్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ చైతన్య డిఫెన్స్, స్పోర్ట్స్ అకాడమీ నుండి వేములవాడ పట్టణానికి చెందిన పులి రామ్ గోపాల్ సుధారాణిలా కుమార్తె పులి సన్నిత మాదకద్రవ్యాల నివారణ అనే థీమ్ తో పర్వతాన్ని అధిరోహించడం జరిగింది. దీనికి 12 గంటల సమయం పట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సన్నిత అభినందిస్తూ భవిష్యత్తులో ఇంటర్నేషనల్ మౌంటనీరు కావాలని సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ, ఉపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ బీ సలావుద్దీన్, శ్రీనివాస్ తిరుపతి,మల్లేశం, సంఘ స్వామి, చంద్రమోహన్, స్వామి తదితరులు పాల్గొని సన్నత ను అభినందించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం




**-పలికిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాయితి ఆశాదిప్ రెడ్డి..**

**అక్టోబర్ 12 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గం తాండ్ర గ్రామ కాంగ్రెస్ పార్టీ యంగ్ డైనమిక్ యువ నాయకుడు కాయితీ ఆశాదిత్ రెడ్డి. దసరా పండుగకు తన సొంత గ్రామానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చ మిచ్చిన కాయితీ ఆశాదీప్ రెడ్డి. తాండ్ర గ్రామ అభివృద్ధికి తను చదువుకున్న పాఠశాల నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన మహానుభావుడు మన ప్రాంతవాసిమనముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆశాదీప్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. తాండ్ర గ్రామంలో ముఖ్యమైన అభివృద్ధి పనుల విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.